క్రీడాకారిణికి సీపీ అభినందన

అభినందిస్తున్న సీపీ సునీల్‌దత్

మామిళ్ల గూడెం, నవంబర్ 1: ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యంలో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లె టిక్స్ చాంపియన్ షిప్ మిడ్ రిలేలో నగరానికి చెందిన షేక్ ఆఫ్రీన్ 32వ స్థానం సాధించింది. ఆమె తండ్రి ఖమ్మం యూనిట్ హోంగార్డుగా పనిచేస్తున్నారు. ఆఫ్రీన్‌ను పోలీస్ కమిష నర్ సునీల్‌దత్ శుక్రవారం తన కార్యాల యంలో అభినందించి, శాలువా కప్పి సన్మానించారు. ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న ఆఫ్రీన్, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవి ద్యాలయం గ్రౌండ్‌లో జరిగిన 10వ తెలం గాణ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో, హనుమకొండ జేఎన్ స్టేడి యంలో జరిగిన 10వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో, కరీంనగర్ ప్రాంతీయ హాస్టల్‌లో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర సౌత్ జోన్ అథ్లెటి క్స్‌లో ఛాంపియన్ షిప్స్ 200, 400 మీటర్ల ట్రిబుల్ జంప్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలో ప్రతిభ చాటింది. కార్యక్రమంలో ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.

సన్నరకానికి రూ.500 బోనస్ : ఎమ్మెల్యే రాగమయి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్, నవంబర్1: మండల పరిధిలోని రామాన గరం గ్రామంలో ఐకేపీ ద్వారా సన్న రకం, లావురకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగ మయి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సన్నరకం ధాన్యం క్వింటాకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుం దని తెలిపారు.

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

సత్తుపల్లి, నవంబర్ 1: మత్స్యకారులు మత్స్య సంపదను పెంచి ఆర్థికంగా ఎదగా లని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బేతుపల్లి పెద్దచెరువులో 3 లక్షల 30 వేల చేపపిల్లలను ఆమె విడుదల చేశారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి: ఏడీఏ

పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ విజయచంద్ర

మధిర/ మధిర రూరల్, నవంబర్ 1: రైతులు తమ పంట పొలాల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మధిర ఏడీఏ విజయచంద్ర సూచించారు. మండలం లోని దిడుగుపాడు గ్రామంలో పత్తి, మిర్చి పంటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఇటీవలి అధిక వర్షాల వల్ల పత్తి పంటను రసం పీల్చే పురుగులు, గులాబీరంగు పురుగులు ఆశించినట్లు చెప్పారు. వాటి నివార ణకు పలు సూచనలు చేశారు. ఏఈవో టీ.జిష్ణు, రైతులు పాల్గొన్నారు.

సాగుకు నాణ్యమైన విద్యుత్ అందించాలి: ఏఈ

చింతకాని, నవంబర్ 1: ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయానికి నాణ్యమైన విద్యు త్‌ను అందించాలని ఏఈ చావా శ్రీధర్ సూచించారు. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తిచేయాలని ఆదేశించారు. మండలంలో వందనం గ్రామంలో శుక్రవారం నిర్వహిం చిన పొలం బడి కార్యక్రమంలో భాగంగా పొలాల్లోని వ్యవసాయ కనెక్షన్లలో ఏర్పడిన మరమ్మతులను స్వయంగా పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. సిబ్బంది సందీప్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, కిషన్, రైతులు పాల్గొన్నారు.

భారతమ్మకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

భారతమ్మను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతకాని, నవంబర్ 1: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య సతీమణి భార తమ్మను ఆ పార్టీ మండల నాయకులు పరామర్శించారు. మండ లంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఉన్న పులయ్య స్వగృహానికి వెళ్లిన నాయకులు.. భార తమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని అన్నారు. హనుమంతరావు, రమేశ్, శ్రీను, వెంకట్రామారావు, కోటయ్య, రత్నాకర్, నర్సయ్య, నరసింహరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చర్యలు

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం, నవంబర్ 1: ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చెప్పారు. ఆయన శుక్రవారం పాత డీఆర్‌డీఏ కార్యాలయాన్ని సంద ర్శించారు. ఆవరణలో ఉన్న ఆటో డ్రైవ ర్లతో మట్లాడారు. వారి ఆర్థిక స్థితిగ తులు, సమస్యలను తెలుసుకున్నారు. ఆటో అడ్డాల వద్ద కార్పొరేషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేపడతామన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.5లక్షల బీమా సౌకర్యం ఉందని చెప్పారు. దీనిని ఉపయోగించుకోవాలని కోరారు.

నిర్మాణ పనులు తనిఖీ

మామిళ్లగూడెం, నవంబర్ 1: జిల్లా సైనిక సంక్షే మాధికారి కార్యాలయాన్ని శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి వివరాలు తెలుసు కున్నారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. భవన ప్రవేశ ద్వారం రెండువైపులా ఉండేలా చూడాలన్నారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల సందర్శన

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 1: నగరంలోని మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శిం చారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలి బోధనను విద్యా ర్థులతోపాటు కూర్చుని పరిశీలించారు. వారితో పాటు మధ్యాహ్న భోజనం చేశారు. శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ఏఎంవో రవికుమార్, హెచ్ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దివ్య దీప్తుల శోభావళి

సత్తుపల్లి : పటాకులు వెలిగిస్తున్న సండ్ర

వైరా టౌన్ : దీపావళి సంబరాలు

కారేపల్లి : కేజీబీవీలో..

జిల్లా ప్రజలందరూ సమైక్యతను చాటుతూ దివ్య దీపుల దీపావళిని గురువారం సంబురంగా జరుపుకున్నారు. నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వది లిన ఆనందంలో ప్రజలందరూ దీపావళి పండు గను ఆనందంగా జరుపుకుంటారన్నది పురా ణోక్తి. చీకట్లను పారదోలుతూ వెలుగులు విర జిమ్మే ఈ పండుగను విజయానికి ప్రతీకగా భావిస్తూ జరుపుకుంటారు. ఇందులో భాగంగా జిల్లాలోని నివాస సముదాయాలన్నీ దీప మాలి కల శోభతో వెలుగొందాయి. ఊరూవాడలన్నీ పటాలకు చప్పుళ్లతో మార్మోగాయి. ఇక మహిళ లందరూ తమ తమ ఇళ్లలో లక్ష్మీపూజలు చేశారు. యువకులు,చిన్నారులు రాత్రివేళ పెద్ద ఎత్తున పటాకులు పేల్చి సందడి చేశారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

బీజేపీవి నియంత పోకడలు

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 1: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నియంత పోకడలతో వ్యవహరిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చేందుకు కులమతాలను అడ్డుపెట్టుకుంటోందని, అది కేవలం సంపన్నుల కనుసన్నల్లో నడుస్తోందని ఆరో పించారు. సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయినందున నేలకొండపల్లి మండలం భైరవునిప ల్లిలో పార్టీ మండల కార్యదర్శి భానుప్రసాద్ అధ్య క్షతన శుక్రవారం జరిగిన పార్టీ వేడుకల్లో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీలన్నీ సీపీఐ నుంచే పుట్టాయని గుర్తు చేశారు. ప్రజా సమస్యలే తమ పార్టీ అజెండా అని అన్నారు.

బీద విద్యార్థికి ఆర్థిక సహాయం

వైరాటౌన్, నవంబర్ 1: వైరా పట్టణం బ్రాహ్మ ణపల్లికి చెందిన కాంగ్రెస్ కిరణ్ కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. కిరణ్ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న సోమవరం గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండబోలు సురేష్, వారి అక్క కొండబోలు లలిత ప్రతి సంవత్సరం కిరణ్‌కు రూ.15వేలు ఇస్తానని పేర్కొన్నారు. ఈ సంవత్సరం రూ.15వేలను ఉపా ధ్యాయులు సూర్యప్రకాశరావు ద్వారా పంపించారు.

'శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు'

మధిర, నవంబర్ 1: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మధిర పట్టణ ఎస్సై సంధ్య స్పష్టం చేశారు. మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ట్రాన్స్‌జెండర్లకు శుక్రవారం ఆమె కౌన్సిలింగ్ ఇచ్చారు. గృహ ప్రవేశాలు, శుభకా ర్యాలు, ఇతర వేడుకల దగ్గరకు వెళ్లి గొడవలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

చేకూరి కిశోర్‌బాబుకు పలువురి నివాళి

మధిర, నవంబర్ 1: మధిర 4వ వార్డు ఇల్లెం దులపాడుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ చేకూరి కిశోర్‌బాబు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు హాజరై కిశోర్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మరిదిని కత్తితో పొడిచిన వదిన

ఆసుపత్రిలో చికిత్స అందించేలోపే మృతి
ఎంవీ పాలెంలో పండుగ పూట విషాదం

ఖమ్మం రూరల్, నవంబర్ 1: సాక్షాత్తూ తన భర్త సోదరుడైన (మరిది)ని ఓ మహిళ కత్తితో పొడిచిన ఘటన ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఖమ్మం రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. మండలం లోని ఎం.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కొర్నా రామయ్యకు ఇద్దరు కుమారులు ప్రశాంత్, ప్రదీప్ (27)తో పాటు కుమార్తె ప్రవళ్లిక ఉన్నారు. రామయ్య భార్య 20 ఏళ్ల క్రితం చనిపోయింది. అయితే, రెండు రోజుల క్రితం కూతురు ప్రవళ్లిక పుట్టింటికి వచ్చింది. ఈ క్రమంలో 'ఇల్లు శుభ్రంగా లేదు.. శుభ్రంగా ఉంచుకోవాలి' అని సూచించిన అంశంపై ప్రవళ్లికకు, ఆమె సోదరుడు ప్రశాంత్ భార్య ఇందుకు మధ్య ఆదివారం రాత్రి స్వల్ప వాగ్వాదం జరిగింది. ఇంట్లో పరిస్థితిని గమనించిన ఇందు మరిది ప్రదీప్.. తన అక్క ప్రవళ్లికను అదే గ్రామంలోని బంధువుల ఇంటికి తీసుకెళ్లి అక్కడ ఉంచాడు. తరువాత ఇంటికి వచ్చి.. 'మా అక్కను ఎందుకు తిట్టావు' అని వదిన ఇందును ప్రశ్నించాడు. దీంతో వదిన, మరిది మధ్య కూడా వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఇంటి పక్కనే ఉన్న ఇందు పెద్దమ్మ రెంటాల మణి, అమ్మమ్మ రెంటాల భాగ్యలక్ష్మి, తల్లి దాసరి జయమ్మల ప్రోద్బలంతో పదునైన కత్తితో ప్రదీప్‌ను ఇందు పొడిచింది. దీంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలాడు. ఇరుగుపొ రుగూ వారు వెంటనే వచ్చి ప్రదీప్‌ను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లాడు. వైద్యులు చికిత్స అందించేలోపే ప్రదీప్ మరణించాడు. దీంతో ఆ గ్రామంలో పండుగ పూట విషాదఛా యలు నెలకొన్నాయి. పరిస్థితి మరింత అదుపు తప్పకుండా ఉండేందుకు ఆది, సోమవారాల్లో సీఐ ముష్కారాజ్ ఆధ్వర్యంలో పోలీసులు ఆ గ్రామంలో బందోబస్తు నిర్వహించారు. మృతుడి తండ్రి కొర్ల రామయ్య ఫిర్యాదు మేరకు ఇందు తోపాటు ఆమెకు సహకరించిన వారిపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ఖమ్మం రూరల్, నవంబర్ 1: మండలంలోని చేగొమ్మ క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. జీళ్ల చెరువు గ్రామానికి చెందిన కత్తి భీష్మ అనే మహిళ.. ఈ రోడ్డు ప్రమాదంతో గాయపడింది. దీంతో స్థానికులు ఆమెను 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రాజేశ్వరపురంలో రేపు ఉచిత వైద్య శిబిరం

కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 1: నేలకొండపల్లిలోని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని రాజేశ్వపురం ప్రాథ మిక పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సొసైటీ చైర్మన్ నెల్లూరి వీరబాబు శుక్రవారం తెలిపారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థో, షుగర్, డెర్మటాలజీ, ఈఎన్‌టీ, డైట్ స్పెషలిస్టులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారని సూచించారు. స్థానికులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవా లని సొసైటీ అధ్యక్షులు పొన్నగాని శ్రీనివాసరావు, కార్యదర్శి తెల్లగొర్ల లింగ స్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు కోరారు.

'9, 11 తరగతుల్లో ప్రవేశాలకు గడువు పొడిగింపు'

కూసుమంచి, నవంబర్ 1: పాలేరులోని జవహర్ నవోదయ విద్యాల యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 9, 11 తరగతుల్లో ఏర్ప డిన ఖాళీల భర్తీ కోసం దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 9 వరకు పొడి గించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. గత నెల 30తోనే గడువు ముగిసినప్పటికీ సాంకేతిక కారణాలలో విద్యాలయ సంస్థ ఈ నెల 9 వరకు దానిని పొడిగించారని చెప్పారు.

దరఖాస్తులకు ఆహ్వానం

కారేపల్లి, నవంబర్ 1: మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలుగు అధ్యాపకురాలు నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ పసుపులేటి శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్‌లో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి పోస్టు గ్రాడ్యు యేట్ పూర్తి చేసి బీఈడీ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 4వ తేదీ లోపు స్థానిక పాఠశాలలో దరఖాస్తు సమర్పించాలని కోరారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 1: జిల్లాలోని కేజీబీవీలలో అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన మహి ళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 8వ తేదీలోపు కలెక్టరేట్ లోని డీఈవో కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు.

అమరవీరులకు నివాళి

కొణిజర్ల, నవంబర్1: మండల పరిధిలోని ఎల్లన్ననగర్ గ్రామంలో సీపీ ఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ గ్రామ కమిటీ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన అమరవీ రుల ఫొటోల వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ అరుణ పతాకాన్ని వైరా డివిజన్ నాయకులు గోగుల సోములు ఎగు రవేశారు. గండికోట బాబు, రాపోలు కృష్ణ, గుగులోతు లాల్‌సింగ్, భూక్యా చిన్నరాప్స్, బాబు, బుల్లి పద్మ, గోగుల వెంకన్న, గోవుల నరసింహారావు, వల్లపు నరసింహారావు పాల్గొన్నారు.

మెస్ చార్జీల పెంపుపై విద్యార్థినుల హర్షం

వైరారూరల్, నవంబర్ 1: గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించే విద్యా ర్థుల సౌకర్యార్థం మెస్ చార్జీలు పెంచడం పట్ల మండలంలోని వైరా, ముసలి మడుగు మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

కొణిజర్ల, నవంబర్ 1: తండ్రి మందలించాడనే మనస్థాపంతో యువకుడు పురుగుమందు తాగి బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని తని కెళ్లలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చల్లా చాణిక్య(23) తండ్రి నాగేశ్వరరావుకు రెండు లారీలు ఉన్నాయి. తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్న చాణిక్య పనుల విషయంలో తండ్రి మందలిం చాడు. క్షణికావేశానికి లోనై పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుప త్రిలో పంచనామా నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

మహిళలపై హింసను అరికట్టాలి

వైరాటౌన్, నవంబర్ 1: మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, చిన్నారులను కాపాడుకుందాం.. చిరు దివ్వెలు వెలిగిద్దాం.. అంటూ ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి మాట్లాడుతూ.. మహిళలపై దాడులు పెరుగుతున్నాయన్నారు.

టీయూఎస్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

వైరాటౌన్, నవంబర్ 1: తెలంగాణ ఉద్యమకారుల సంఘం(టీయూఎస్) అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ పాషా, గౌరవరపు డేవిడ్‌రాజు ఎన్నికయ్యారు. గురువారం వైరాలో జరిగిన సంఘ నిర్మాణ సమావేశంలో కమిటీని ఏకగ్రా వంగా ఎన్నుకున్నారు. యామాల గోపాలరావు, పూర్ణకంటి రామారావు, సూర్యదేవర సంగమేశ్వరప్రసాద్, గిద్దగిరి సత్యనారాయణ, పామర్తి నర్సింహా రావు, షేక్ లాల్‌మియా, సయ్యద్ అతావుల్లా, ఓర్సు శ్రీనివాసరావు, దొంతా నర్సింహారావు, నల్లగట్ల బాబు, మిట్టపల్లి రాఘవరావుతో పాటు 22 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

వైరారూరల్, నవంబర్ 1: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెం దిన ఘటన మండలంలోని గరికపాడు గ్రామంలో గురువారం చోటు చేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తెల్లపుట్ల గోపి గురువారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి వాలీబాల్ ఆడాడు. ఆ తర్వాత తన స్నేహితులతో కలిసి గరికపాడు వద్ద ఏటిలో ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత కొడుతున్న గోపి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో స్నేహితులు కుటుంబ సభ్యులకు విషయం చెప్పారు. వెంటనే వారు వైరాలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా గోపి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గోపి మృతి పట్ల తమకు అనుమానం ఉందని, కుటుంబసభ్యులు పోలీసులు తెలి పారు. పోలీసులు గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం పంపించారు. తండ్రి దేవదాసు ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వైరారూరల్, నవంబర్ 1: మండల పరిధిలోని తాటిపూడి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో పి. సరస్వతి ప్రారంభించారు. ఏవో మయాన్ మంజుఖాన్, ఐకేపీ ఏపీవో శ్యామ్, ఎంపీవో జ్యోత్స్నదేవి తదితరులు పాల్గొన్నారు.

'మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి'

మధిర/ మధిర రూరల్, నవంబర్ 1: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ పృథ్వీరాజ్ సూచించారు. స్థానిక టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగ తుల విద్యార్థులకు శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. టీవీఎం స్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సీసీఐ'కి లూజు పత్తినే తేవాలి

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 1: భారత పత్తి సంస్థ(సీసీఐ) కొనుగోలు కేంద్రా లకు లూజు పత్తిని మాత్రమే తీసుకురావాలని డీఎంవో ఎంఏ అలీం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా తొమ్మిది జిన్నింగ్ మిల్లుల వద్ద సీసీఐ కేంద్రాల్లో శుక్రవారం నాటికి 85 మంది రైతుల నుంచి 173 మెట్రిక్ టన్నుల పంటను కొనుగోలు చేసినట్లు వివరించారు. సీసీఐ మద్దతు ధర క్వింటాల్ రూ.7,521 ప్రకటించినట్లు, 8-12 శాతం తేమ కలిగిన పంటను మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పత్తి పంట కొను గోళ్లకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు వాట్సాప్ నంబర్ 88972 81111ను ప్రారంభించినట్లు తెలిపారు. పంటను తీసుకొచ్చే రైతులు ఆధార్, పట్టా పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను తీసుకురావాలని తెలిపారు.

బదిలీ ఆర్డీవోకు సన్మానం

మామిళ్లగూడెం, నవంబర్ 1: తొర్రూరుకు బదిలీ అయిన ఆర్‌డీవో జి.గణేష్‌ను కలె క్టర్ ముజమ్మిల్‌ఖాన్ శుక్రవారం కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో సన్మానించి జ్ఞాపికను అందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, డీఆర్‌వో రాజేశ్వరి, ఆర్డీ వోలు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ పాల్గొన్నారు.

5న బీసీ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ

మామిళ్లగూడెం, నవంబర్ 1: రాష్ట్రంలో స్థానిక సంస్థలవారీగా రిజర్వేషన్ల మామాషా విషయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 5న జిల్లాకు రానుంది. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాత పూర్వక అభిప్రాయాలను ఉదయం 10.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరిస్తుంది. నిర్దేశిత నమూనాలో తెలుగు, ఇంగ్లిష్ భాషలలో అఫిడవిట్‌లో ఇవ్వాలి. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శుక్రవారం ఓ ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

రేషన్ షాపు సమయాన్ని పాటించాలి


ఖానాపురం షాపును తనిఖీ చేస్తున్న డీటీ విజయ్‌బాబు

రఘునాథపాలెం, నవం బర్ 1: రేషన్ షాపుల డీలర్లు సమయ పాలన పాటిస్తూ, వినియోగదారులకు బియ్యం పంపిణీ చేయాలని ఖమ్మం అర్బన్ సివిల్ సప్లై ఇన్‌చార్జ్ డిప్యూటీ తహసీల్దార్ విజయ్ బాబు ఆదేశించారు. ఆయన శుక్రవారం ఖమ్మం అర్బన్ మండలంలోని పాండురంగా పురం-2, ఖానాపురం, పాకబండబజార్ రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లను, ఆథరైజేషన్‌ను, స్టాకును పరిశీలించారు. షాపుల నిర్వహణలో నిబంధన లను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సుధాకర్‌కు పరామర్శ

సుధాకర్‌ను పరామర్శిస్తున్న సండ్ర

పెనుబల్లి, నవంబర్ 1: మండలంలోని తుమ్మలపల్లికి చెందిన కొత్తపల్లి సుధాకర్ ఇటీ వల అనారోగ్యానికి గురై ఖమ్మంలో చికిత్స పొందుతు న్నాడు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయనను పరా మర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నెల్లూరి భద్రయ్యకు 'కందాల' పరామర్శ

భద్రయ్యను పరామర్శించిన కందాల

కూసుమంచి (నేలకొండ పల్లి), నవంబర్ 1: నేలకొండ పల్లి మండలం మండ్రాసుప ల్లిలో కాంగ్రెస్ నాయకుడు నెల్లూరి భద్రయ్యను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేంద ర్‌రెడ్డి శుక్రవారం పరామర్శిం చారు. ఉన్నం బ్రహ్మయ్య, నాగు బండి శ్రీనివాసరావు, అనగాని నర్సి హారావు, కోటా సైదిరెడ్డి, నంబూరి సత్యనారాయణ, మస్తాన్‌రెడ్డి, రాంబాబు, వెంకన్న, ఆదాం, సిద్ధు, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు న్యాక్ 'ఏ' గ్రేడ్

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 1: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల న్యాక్ 'ఏ' గ్రేడ్ సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి తెలిపారు. ఆమె శుక్రవారం కళాశాలలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఈ నెల 24, 25 తేదీల్లో న్యాక్ బృందం కళాశాలను సందర్శించి మౌలిక వసతులు, పరిశోధన ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేసిందని చెప్పారు. మూడోసారి కూడా ఏ-గ్రేడ్ వచ్చినట్లు పేర్కొన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

సత్తుపల్లిటౌన్, నవంబర్ 1: కార్తీకమాసం సందర్భంగా అన్నవరం పంచారామా లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డీఎం యు.రాజ్యలక్ష్మి తెలిపారు. అన్నవరం నవంబర్ 3, 10, 14, 17, 24 తేదీల్లో 64099 సర్వీస్‌నెంబర్‌తో డీలక్స్ బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, కామ ర్లకోట, ద్రాక్షారామం క్షేత్రాలకు నవంబర్ 3, 10, 17, 24 తేదీల్లో బస్సులు ఏర్పాటు చేశామని, శబరిమలైకు అద్దెకు బస్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

పంట పొలాల దారిని పరిశీలించిన తహసీల్దార్

ముదిగొండ, నవంబర్ 1: తమ పొలాలకు దారి ఏర్పాటుచేయాలన్న రైతుల అభ్య ర్థన మేరకు తహసీల్దార్ సునీతా ఎలిజిబెత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని మల్లారం గ్రామంలో అసైన్‌మెంట్ భూమిని కొందరు ఆక్రమిచాంటూ కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. అసైన్‌మెంట్ భూమి ఆక్రమణదారులు తమ పొలా లకు వెళ్లడానికి దారి లేకుండా చేశారని గ్రామంలోని కొందరు రైతులు రెవెన్యూ అధి కారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ స్పందించి సర్వేయర్‌తో వెళ్లి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఇరుపక్షాల రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో బోనకల్లు విద్యార్థుల ప్రతిభ

బోనకల్లు, నవంబర్ 1: ఖమ్మం, భద్రాద్రి జిల్లాల స్థాయి బీసీ గురుకుల పాఠశాలల క్రీడల్లో ఓవరాల్ చాంపియన్లుగా బోనకల్లు ఎంజేపీ పాఠశాల విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల గురుకుల విద్యాశాఖ అధికారి బ్యూలారాణి, ఖమ్మం ఉప జిల్లా అధికారి జ్యోతిర్మయి బహుమతులు అందుకున్నారు.

'రేపు కాశయ్య, ఎస్‌వీఎన్ విగ్రహాల ఆవిష్కరణ'

ఖమ్మం రూరల్, నవంబర్ 1: జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ప్రముఖ రాజకీయవేత్త చేకూరి కాశయ్య, మరో ప్రముఖుడు ఎస్‌వీ నారాయణరావుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 3న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు చేకూరి ఫౌండేషన్ చైర్మన్ గంగవరపు శంకరయ్య, సెక్రటరీ సత్యనారాయణ ప్రసాద్, డైరెక్టర్ జీవీ రమణరావు తెలిపారు. మండంలోని చేకూరి ఫౌండేషన్ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమాశేంలో వారు మాట్లాడారు.

'ఎడ్ల బండ్లపై ఇసుక తోలకాలను అనుమతించాలి'

ఎర్రుపాలెం, నవంబర్ 1: మండలంలోని ఇసుక రీచ్‌ల నుంచి ప్రజల అవసరాల కోసం ఎడ్ల బండ్లతో ఇసుక తోలుకునేందుకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు అరుణోదయ విద్యార్థి

పెనుబల్లి, నవంబర్1: మండలంలోని వీ.ఎం.బంజర గ్రామంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థి భూక్యా రిషిరాయ్‌నాయక్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపి కయ్యాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయిలో కొత్తగూడెంలో జరిగిన కరాటే పోటీల్లో రిషిరాయ్‌నాయక్ ప్రథమస్థానంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు అరుణోదయ పాఠశాల కరస్పాండెట్ బీ.శంకర్, వీ.శ్రీను తెలిపారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేత

కొణిజర్ల, నవంబర్ 1: మండల పరిధిలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థిని కేసా కిర్మయి పుట్టినరోజు సంద ర్భంగా పాఠశాలలో చదువుతున్న 201 మంది విద్యార్థులకు రూ.65 వేలు విలువైన టీషర్ట్స్, షార్ట్స్, స్పోర్ట్స్ యూనిఫాం శుక్రవారం అందజేశారు.